సాంఘిక సంక్షేమ వసతి గృహాలను గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

- కార్పొరేట్, ప్రైవేట్ విద్య సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి!
- మే 29 నుండి జరిగే ఉత్తరాంధ్ర విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు

విశాలాంధ్ర-పలాస : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 29 నుండి 31 వరకు జరిగే ఉత్తరాంధ్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి. జాన్సన్ బాబు అన్నారు.ఆదివారం కాశీబుగ్గ శివరామ ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో నూతన విద్యా విధానం పేరుతో దేశాన్ని కాషాయీకరణ హిందూ మతతత్వపు ఆలోచనలు చిన్నవయసు లోనే విద్యార్థుల మెదల్లోకి వేయడం కోసం ఈజాతీయ విధానాన్ని తీసుకొచ్చారని జాతీయ విద్యా విధానాన్ని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కూడా అమలు చేయరాదని, నూతన విద్యావిధానం మూడు ,నాలుగు ,ఐదు ,తరగతులు విలీనం చేయడం ద్వారా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గ పేద ప్రజల ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికే దాదాపుగా 2650 పాఠశాల విలీనం అవ్వడం జరిగిందని టీచర్ పోస్ట్ పోస్టులు ఖాళీ అయి బాలికలు డ్రాప్స్ పెరిగిందని అన్నారు.నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తానని చెప్పి కలిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం జరిగిందని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేస్తారని సరిపడా నిధులు కేటాయించలేదని పీహెచ్డీ ,ఎంఫిల్ విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫెలోషిప్స్ విద్యార్థులకు అందించడం లేదన్నారు. కనీసం ఒక విశ్వవిద్యాలయానికి వంద కోట్లు అయినా కేటాయించాల్సినటువంటి అవసరం ఉందని .ల్యాబ్లో ,లైబ్రరీలు హాస్టల్స్, నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అక్రమ అడ్మిషన్లు అధిక ఫీజులు పుస్తకాలు దుస్తులు అమ్మకాలు నిర్వహిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా అపార్ట్మెంట్లలో కళాశాలలో స్కూలు నడుపుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ చర్యలు తీసుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉందని అధికారులు ముడుపులకు కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు. విచ్చలవిడిగా యదేచ్ఛగా పర్మిషన్స్ ఇస్తున్నారు ఒక పర్మిషన్ ఉంటే నాలుగు మూడు స్కూలు నడుపుతున్నారని విద్యార్థులు తండ్రి తండ్రులకు ర్యాంకులు పేర్లతో అడ్వర్టైజ్మెంట్ల పేరుతో కాంపిటీషన్ పెడుతూ మోసం చేస్తులు వసూళ్లకు పాల్పడుతున్నారు కావున తక్షణమే నిబంధనలు పాటించని కార్పొరేట్ చైతన్య నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యాహక్కు చట్టాన్ని ఈ సంవత్సరమైనా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ అంశాల పైన ఈ తరగతిలో చర్చించి భవి ష్యత్తు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేయడం జరి గింది. అలాగే ఈనెల 29 నుంచి 31 వరకు జరగబోయే ఏఐఎస్ఎఫ్ ఉత్తరాంధ్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి ఏఐఎస్ఎఫ్ నాయకులు సూర్య పవన్ మనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్లు మాకొద్దు

- అక్రమాలపై ప్రశ్నిస్తుంటే దాడులు చేస్తామని హెచ్చరికలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు
- మొక్కుబడిగా అధికారులు విచారణపై గ్రామస్తుల ఆగ్రహం.

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : గతేడాది జరిగిన నౌపడ పంచాయతీ లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లు నీలాపు ప్రసాద్ రెడ్డి, బొమ్మాళి రామారావు మాకొద్దని సీతానగరం గ్రామస్తులు డిమాండ్ చేశారు. సంతబొమ్మాళి మండలం కస్పా నౌపడ పంచాయితీ సీతానగరం ఫీల్డ్ అసిస్టెంట్లు నీలాపు ప్రసాద్ రెడ్డి , బొమ్మాళి రామారావు పై ఇటీవల అనేక అవినీతి ఆరోపణలు వెలుగు చూసిన నేపథ్యంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి విచారణకు ఆదేశించారు. దీంతో విచారణ చేపట్టిన టెక్కలి డ్వామా ఏపీడి మురళీ కృష్ణ మొక్కుబడిగా విచారణ చేపట్టడంపై సీతానగరం గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం రాత్రి సుమారు 200 మంది ఉపాధి కూలీలు స్థానిక రచ్చబండ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎర్ర రావని వ్యక్తి మాట్లాడుతూ తన విదేశాలు ఉన్న సమయంలో నా పేరు మీద ఉపాధి పనులు బిల్లులు చేసుకున్నారాని, దింతో వేతనాలు నాకు అందలేదని తెలిపారు. విచారణ సమయంలో తనకు ఏమీ చెప్పకుండా మీకు వేతనాలు ఇప్పిస్తామంటూ ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పి సంతకాలు చేయించుకున్నారని తెలిపారు. విచారణకు వచ్చిన అధికారులు సైతం ఎందుకు సంతకాలు పెడుతున్నారు అనే విషయం తెలుసుకోకుండా గుడ్డిగా సంతకాలు చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా తార రామారావు అనే వ్యక్తి తన కుమారులు దుబాయ్ లో ఉన్నారని ఆయన పేరున మస్టర్లు వేశారని ఆయన వచ్చినాక ఆయన దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసుకున్నారాని తెలిపారు. గతేడాది మొక్కలు నాటి పనులు చేశామని దాని వేతనాలు కూడా ఇప్పటివరకు అందలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన అప్పారావు అనే యువకుడు నీలాపు ప్రసాద్ రెడ్డి ,రామారావు అక్రమ దందాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గత ఆర్థిక సంవత్సరంలో నాలుగు వారాలు పని చేయగా మూడు వారాలు మాత్రమే వేతనాలు అందాయని ఇంకొక వారం వేతనాలు అందలేదని, జాబ్ కార్డు మంజూరు చేస్తామని 200 నుండి 400 వరకు వసూలు చేశారని, గత రెండు సంవత్సరాల క్రితం రెవెన్యూ ప్లాంటేషన్ పథకంలో మొక్కలు నాటి ఆ వేతనాలు కూడా రాలేదని, వేతన దారుల దగ్గర వేతనాలు జమైన తర్వాత రూ.100 నుంచి 200 రూపాయల తీసుకుంటున్నారని తెలిపారు. వాస్తవాలు విచారణలో తెలియజేస్తే వారి ఇంటికి వెళ్లి వ్యక్తిగతంగా దూషిస్తూ నేను లేకపోతే గ్రామానికి ఉపాధి పనులు ఉండవని నీలాపు ప్రసాద్ రెడ్డి ,రామారావు బెదిరించినట్లు గ్రామస్తులు తెలిపారు. అనేక అక్రమాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ తో మేము పనులు చేయలేమని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొని ఫీల్డ్ అసిస్టెంట్ తొలగించాలని సీతానగరం, నౌపడ

మోటార్లుతో నీటి చౌర్యం... తాగునీటికి ఇక్కట్లు

పట్టించుకోని పురపాలక సంఘం

విశాలాంధ్ర-ఆమదాలవలస: వేసవి కాలం పట్టణ ప్రాంతంలో త్రాగునీరు కు మహిళలు నానా తంటాలు పడుతుంటారు. అటు నాగావళి ఇటు వంశధార నదులు ఉన్నప్పటికీ మధ్యనున్న ప్రాంతం తాగునీటికి నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటిని చౌర్యం చేసే వ్యక్తులు రెచ్చిపోతున్న కరణంగా సామాన్యులకు తాగునీరు అందడం లేదు. తాగునీటి చౌర్యాన్ని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించటం విడ్డూరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆముదాలవలస ప్రాంతంలోని తిమ్మాపురం, లక్ష్మిడిపేట, లతో పాటు సప్తపురాలు, చింతాడ ప్రాంతాలకు నీటి కష్టాలు నిత్యం ఉన్నాయి. నాగావళి నదిపై కొత్తవలస వద్ద పంప్ హౌస్ ఉంది. అలాగే వంశీ గారి పై అలమాజీపేట పంపు హౌస్ ద్వారా పట్టణానికి తాగునీరు అందిస్తున్నారు. ప్రభుత్వం తాగునీటిపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టినప్పటికీ కొంతమంది పెద్దల నిర్వాహకం కారణంగా అన్ని ప్రాంతాలకు సమంగా తాగునీరు అందడం లేదు. ముఖ్యంగా మోటార్ల ద్వారా అధికార పార్టీకి చెందిన కొంతమంది పెద్దలు ట్యాంకర్లకు నీరు నిలువ చేయడంతో మిగి లిన వారికి తాగునీటి కష్టాలు తప్పడం లేదు. మోటార్లు తొలగించాలని పాలకులు పలు మార్లు బహిరంగ సభల్లో ఊదర గొట్టిన ప్పటికీ కార్యాచరణలో అమలు కావడం లేదు. మోటార్లు తొలగించేందుకు అధి కారులు ఉపక్రమించినప్పుడు వాడు మన వాడే అటువైపు వెళ్లొద్దు అంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేస్తారు. బహిరంగ సభలో ఒకటి లో లోపల మరొకటిగా మాటలు ఉండటంతో అధికారులు ఏమి చేయలేక పోతున్నారు. లక్ష్మిడిపేట గ్రామానికి వస్తే నిత్యం తాగునీటికి కష్టాలు పడాల్సి వస్తుంది. అధికార పార్టీకి చెందిన వ్యక్తి ఆదేశాల మేరకు మోటార్ల వైపు అధికారులు చూడటం లేదు. అవార్డులో వీధికి సుమారు పదుల సంఖ్యలో మోటార్లు ఉన్నాయి. దీంతో పబ్లిక్ కుళాయి ల వద్ద మహిళలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. మున్సిపాలిటీ పరిధిలో గల 22 వ వార్డు లక్ష్ముడుపేట లో మంచినీటి కొళాయి లకు కొంతమంది మోటార్లు బిగించినందున, మిగతా వారికి తాగునీరు రాక కటకట లాడు తున్నారు. గతంలో పలుమార్లు విన్నవించి నప్పటికీ, మోటార్లు తీయలేదు సరి కదా కనీసం కొళాయిలు విడిచి పెట్టినప్పుడు కరెంటు అయినా నిలుపుదల చేయమని మొరపెట్టుకున్నా ఫలితం కనిపించలేదని స్వయంగా శాసనసభాపతి తమ్మినేని సీతారాం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వీధులలో మహిళలు మొర పెట్టుకున్న అంశాలను తక్షణ చర్యలు చేపట్టా లని మున్సిపల్ ఏఈ అప్పల నాయుడు, కమిషనర్ రవి సుధాకర్ కు స్వయంగా పార్టీలకు అతీతంగా మోటార్లు అన్నింటిని తొలగించి అవసరమైతే కేసులు నమోదు చేయించమని ఆదేశించి నప్పటికీ ఫలితం కనిపించలేదని ఖాళీ బిందెలతో మహిళలు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాంతంలో అంతకంటే ఎక్కువగా మోటార్లు ఉన్నాయి. దృష్టి సారించాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో నీటి చౌర్యం చేసే వ్యక్తులు రెచ్చిపోతున్నారు. ఉన్నతాధి కారులు దృష్టి సారించి సామాన్యులకు తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-కవిటి: మండలం లోని రాజపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1998-99 విద్యా సంవత్సరములో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పించిన అలనాటి ఉపాధ్యాయులు పూడి నీలాచలం, పండి బలరామమూర్తి, పి కృష్ణారావు తోపాటు పలువురు గురువులకు పూర్వ విద్యార్థులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు అలనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-మందస : మండలంలో వివిధ కారణాలతో మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ ఆదివారం పరామర్శించారు. బాలిగాం గ్రామంలో సీపాన విజయ్‌కుమార్, పిడిమందస గ్రామంలో అరసవల్లి సంతోష్, సిరిపురం గ్రామం కొల్లాన ఢిల్లీశ్వరరావులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శివాజీ ఆయా మృతుని కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సరుబుజ్జిలి గ్రామంలో దొంగల హల్చల్... పుస్తెలతాడు చోరీ

విశాలాంధ్ర - సరుబుజ్జిలి: మండలంలో గల సరుబుజ్జిలి గ్రామానికి చెందిన ఎండ ఆదిలక్ష్మికి చెందిన రెండున్నర తులాలు బంగారం పుస్తెలతాడు చోరీకి గురైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే. కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. పోలీసులు వివరాలు ప్రకారం ఎండ ఆదిలక్ష్మి శనివారం రాత్రి తలుపులు వేసి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో, రాత్రి 12:30 సమయంలో తాళం పగల కొట్టి ఇంటిలో దూరి పుస్తెలతాడు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలియజేశారు. ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సీ కే. కృష్ణ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రారంభమైన ఉజ్జడి శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం కేంద్రంలో ఉజ్జడి అమ్మవారి చల్లదనంతో ప్రారంభమైన శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలు. ప్రతీ ఏడో ఏటా జరగాల్సిన గ్రామ దేవత ఉత్సవాలను అశేష భక్తజన సందోహం నడుమ ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా ఆనవాయితీ గా వస్తుంది. పాతపట్నం లో గల 72 వీదుల నుండి ప్రజలు కాపు వీధి లో ఉన్న అమ్మవారి పూజా మందిరం నకు చేరుకొని అక్కడ నుండి గ్రామ పోలిమేరలో ఉన్న ఉజ్జడి అమ్మ వారి చల్లని చూపుల కోసం గ్రామస్థులంతా కలసి ఉజ్జిడి పోలమ్మకు చల్ది అన్నము మిరపకాయ ఉల్లిపాయతో కూడిన కలిశాన్ని ప్రతి ఇంటి నుండి తీసుకు వచ్చి గ్రామ శివారులో ఉన్న ఉజ్జిడి పోలమ్మ నివాసమై ఉన్న మహా నింబ వృక్షము వద్దకు చేరుకొని పుజలు చేస్తారు. వరహాన్ని బలిచ్చి భక్తులు వారి వెంట తెచ్చిన చలిదన్నాన్ని ప్రసాదంగా విడిచి పెట్టారు. ఇలా ఎందుకు చేస్తారంటే గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల, దుష్ట శక్తులు గ్రామం లోపలికి ప్రవేశించ కుండా కాపు కాసే చల్లని తల్లి ఉజ్జడి అమ్మ వారు అడ్డుకుంటుందని గ్రామస్థులకు రక్షిస్తుందని పెద్దల నమ్మకం.

పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర -జలుమూరు: గానుగుల ఆదినారాయణ (54) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు మద్యంకు బానిసై జల్సాగా తిరుగుతూ పనిచేయకుండా ఉండడం వలన మృతుని కుమారుడు శంకర్రావు మృతిని భార్య సరస్వతి నీవు పనీపాటా లేకుండా ఇలా ఇ తిరుగుతూ ఉంటే కుటుంబ పోషణ ఎలా సాగేదని కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. దీంతో ఈనెల 10న సాయంత్రం 6 గంటల సమయంలో గ్రామ మొదట్లో ఉన్న ఆంజనేయస్వామి గుడి ప్రక్కన పురుగుల మందు ను డ్రింకులో కలుపుకొని తాగుతుండగా అదే గ్రామానికి చెందిన మెండ శ్రీను చూసి మృతుని కుమారుడు, భార్యకు తెలియజేశారు. అంతట వారు రిమ్స్ ఆసుపత్రి, శ్రీకాకుళంలో జాయిన్ చేయగా చికిత్స పొందుతూ ఆదివారం 21న మృతిచెందినట్లు డ్యూటీ డాక్టర్ తెలియజేశారు. దీంతో ఫిర్యాదు పై ఎస్సై కేసు నమోదు చేశారు.

బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి భాధ్యత

- భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలి
- మున్సిపల్ కమీషనర్ ఓబులేసు

విశాలాంధ్ర-గార: సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం అందరి భాధ్యత అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారాన్ని అందించాలని మున్సిపల్ కమీషనర్ ఓబులేసు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం- 2023 పురస్కరించుకుని కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ, ఎస్.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం జిల్లాలో వివిధ శాఖలా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, గార మండలం కళింగపట్నం బీచ్ లో ఉదయం 7గంటల నుండి 9.30 గంటల వరకు బీచ్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ ఓబులేసు మాట్లాడుతూ మనం ప్రతి దినం చేపడుతున్న పనుల్లో పర్యావరణానికి మేలు చేసేది అయిఉండాలని, ప్రజల్లో మార్పు వచ్చింది అయితో పూర్తి స్థాయిలో మార్పు రావాల్సి ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. వాతావరణ కాలుష్యం లేకుండా ఉండే వస్తువులను వినియోగించాలని, అదేవిధంగా భూమిలో కలిసిపోయే వస్తువులను వినియోగిస్తూ ,మన తోటివారిని కూడా ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగించే విధంగా చైతన్యం తీసుకురావాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం, శానిటేషన్ పై ప్రజల్లో అవగాహన పెరిగిందని, ఇంకా పెంచాల్సిన అవసరముందన్నారు. ప్లాస్టిక్ మరియు చెత్తను డస్ట్ బిన్ లలో వేసి ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుల మంత్రి వెంకటస్వామి, గార తహసీల్దార్ రామారావు, ఎస్ ఎ సి ఎల్ సిబ్బంది, సర్పంచ్ లలితా ఎర్రన్న, బుధ స్కూల్ వ్యవస్థాపకులు ఎర్రన్న స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు, యువ టూరిజం క్లబ్ సభ్యులు, లైన్స్ క్లబ్ సభ్యులు నటుకుల మెహన్, రెవెన్యూ, మునిసిపల్, పర్యాటక, విద్య, మత్స్య, సచివాలయ, ఫారెస్ట్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్మానకు శుభాకాంక్షలు తెలిపిన నర్తు

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు జన్మదిన పురస్కరించుకొని ఆయన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావుకు నర్తు రామారావు దుస్శాలువతో సత్కరించారు.

అల్లం అప్పారావు మృతిపట్ల ఏపీజెఎఫ్ దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రముఖ విద్యావేత్త, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు సుపరిచితులు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం శ్రేయోభిలాషి, జేఎన్టీయూ, కాకినాడ విశ్రాంత వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్లం అప్పారావు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరమ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆయన మరణం సాంకేతిక లోకానికి తీరని లోటని రాష్ట్ర జర్నలిస్టుల ఫోరమ్ కార్యదర్శి శాసపు జోగినాయుడు, శ్రీకాకుళం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు అల్లు యుగంధర్ లు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అప్పారావు జాతీయ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో తన ఉపన్యాసాల ద్వారా భారతదేశ ఖ్యాతిని ఇనుమడింవ జేసి అంతర్జాతీయంగా అనేక ప్రశంశలు అందుకున్న గొప్ప వ్యక్తిగా కీర్తించబడ్డారని పేర్కొన్నారు. అల్లం అప్పారావు మృతి పట్ల శ్రీకాకుళం జిల్లా జర్నలిస్టుల ఫోరమ్ ప్రతినిధులు ఆరవల్లి గృహనంద్, బొడ్డేపల్లి ప్రసాద్ రావు, వి.రాజేంద్ర నాయుడు, కె.అప్పలనాయుడు, బహదూర్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎం.ఏ. వి.సత్యనారాయణ, తదితరులు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సర్వసభ్య సమావేశంలో ప్రముఖులకు నివాళులు

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రసంగం, నివేదికలు తో సాదాసీదాగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన ప్రముఖ దినపత్రిక మండల విలేఖరి దెయ్యం శివాజీ, జగతి గ్రామ మాజీ సర్పంచ్ పిరియా వెంకటరమణ(కర్రి బాబు), మాజీ ఎంపీ కనితి విశ్వనాథం లకు ప్రజా ప్రతినిధులు, అధికారులు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఇటీవల ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయం లో సమావేశం హాజరైన ఎమ్మెల్సీ నర్తు రామారావు కు అధికారులు ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు.హౌసింగ్ ఏఈ సాయి తన నివేదిక చదివి వినిపిస్తున్న తరుణంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఆర్బీకె చైర్మన్ దువ్వ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీల్లో జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనుల్లో జాప్యం, ఇళ్లకు బిల్లులు మంజూరులో అధికారులు జాప్యం జరుగుతుంది దీనికి కారణాలు ఏంటని ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులకు సమాచారం అందజేయడం లేదని అన్నారు. ఈ విషయంపై ఏఈ సాయి స్పందిస్తూ ఇప్పటి వరకు ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన ప్రతి ఒక్క లబ్ధిదారులకు వివిధ స్టేజీలు పరిగణలోకి తీసుకొని బిల్లులు మంజూరు చేయడం జరిగిందని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ సల్ల సుగుణ దేవరాజ్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేష్ రెడ్డి, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఎంసి, పిఏసిఎస్ చైర్మన్లు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి

విశాలాంధ్ర-టెక్కలి: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నవభారత నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆశించారని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వర రావు, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కోత మధుసూదన్ రావు అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు వెళుతున్న భారత్ ను ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచాలని ఆయన ఆశించారని వారన్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా టెక్కలి జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో నాడు నాటిన మొక్కలు నేడు ఫలితాలిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుంటూ ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తూ ముందుకు నడవడం కాంగ్రెస్ పార్టీ స్వభావమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్నూరు ఆనందరావు, రమణ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం

విశాలాంధ్ర-జలుమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా వాలంటరీ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేశారని వైసీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ అన్నారు. రావిపాడు, రాణ, పెద్దదూగం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న వాలంటరీలను ఆమె సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవా లని కోరారు. గతంలో జన్మభూమి కమిటీలు ప్రజలను దోచు కోగా, వైసీపీ ప్రభుత్వంలో ఉన్న వాలంటీర్లు ఇంటింటికీ వెళ్ళి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. టీడీపీ నేతల తప్పుడు ప్రచారాలను ప్రజల నమ్మవద్దని కోరారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తారన్నారు. అదే టీడీపీ వస్తే పథకాలు నిలిచిపోతాయని ప్రజలు దీన్ని గమనించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు వాన గోపి, సీతారాం, టి. మురళీకృష్ణ, బుక్క లక్ష్మణరావు, రాణ సర్పంచ్ ప్రతినిధి దుంగ ప్రసాద రావు, బోర భారతి, సింహాచలం, కోస దామోదర్ రావు, ఎంపీడీవో రవికుమార్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అపూర్వ సాయం

ఇద్దరు కిడ్నీబాధితులకు దత్తత తీసుకున్న పూర్వవిధ్యార్థులు

విశాలాంధ్ర-పలాస: తాత్కాలికంగా రూ.20 వేల రూపాయలు వితరణ విశాలాంధ్ర,పలాస :పదోతరగతి పూర్తి చేసుకుని విడిపోయిన స్నేహితులు పాఠశాల వేదికగా ఆదివారం ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులకు సత్కరించి చక్కనైన బహుమతులతో పాదపూజలు చేశారు. అనంతరం ఆట పాటలతో పాటు ఇరవై ఏళ్ళ క్రితం తమతో చదవుకున్న తోటి విధ్యార్థులు మద్దిల అర్జున్, బైనపల్లి గీతలు ఇద్దరూ కిడ్నీ వ్యాధులకు గురికావడంతో వారికి తక్షణ సాయం కింద రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు వారికి ఎప్పుడు ఎటువంటి సహాయం కావాలన్నా మేమున్నామని ధైర్యం చెప్పి వారికి దత్తత తీసుకున్నారు. దీంతో అపూర్వ కలయికకు అర్థం అంటూ కాశీబుగ్గః పూర్వ విద్యార్థుల కలయిక అంటే పాత జ్ఞాపకాలు, ఆటపాటలతో ఆనందంగా గడపడమే కాదు ఆనారోగ్యానికి గురైన స్నేహితులకు దత్తత తీసుకునే బృహత్తర కార్యక్రమం మొదలు పెట్టారు ఆ స్నేహితులు. వివరాల్లోకి వెళ్లే పలాస మండలం బొడ్డపాడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2003 సంవత్సరములో ఏర్పడిందని పూర్వ ఉపాధ్యాయులు మెచ్చుకున్నారు.

అమ్మవారి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : సిఐ వినోద్ బాబు

విశాలాంధ్ర-పాతపట్నం : మండల కేంద్రంలో 9 సంవత్సరాల అనంతరం జరుగబోయే ఉత్కళాంధ్రుల ఆరాధ్యదైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి పెద్ద పండుగలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ వినోద్ బాబు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పెద్ద పండుగలకు ఉత్సవకమిటీ సభ్యులు అంచనా ప్రకారం సుమారు 10 లక్షలు మంది వరకు వస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. పాతపట్నంలో సుమారు 72 వీధులు ఉన్నాయని ప్రతి వీధికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎస్పీ జి రాధిక ఆదేశాల మేరకు 450 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొంటారని 150 మంది సిబ్బంది హాజరయ్యారని, మిగతా సిబ్బంది 26వ తేదీకి వస్తారని అన్నారు. పండుగలకు ప్రధాన సమస్య ట్రాఫిక్ సమస్య అని రోడ్ల పైన రోడ్డుకు ఇరువైపులా విద్యుత్తు డెకరేషన్లు కారణంగా సగం ఇరుకు రోడ్డుగా తయారు అయిందని దీని ద్వారా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని అందువల్ల వీధుల్లో వాహనాలు ఉంచకుండా ఇండ్లలో లేదా బహిరంగ ప్రదేశాల్లో చోటు ఉన్నచోట వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని కోరారు. అలాగే ఉత్సవాలలో పాల్గొనేవారు తమ పిల్లల జేబులో మీ ఫోన్ నెంబర్ మీ చిరునామా ఒక కాయితం మీద రాసి ఇవ్వాలని ఎవరైన పిల్లలు తప్పి పోతే తెలుసుకోవటం సులభమవుతుందని అన్నారు.

జనసేన మండల నాయకులకు సన్మానం

విశాలాంధ్ర-ఆమదాలవలస : జనసేన మండల పార్టీ నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహ నరావు ఆధ్వర్యంలో సన్మానించారు. జనసేన పార్టీ అధినాయకత్వం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులకు నియోజకవర్గ స్థాయిలో అభినందించాలని ఆదేశించడంతో జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారం సరుబుజ్జిలి, బూర్జ,పొందూరు, ఆముదాలవలస మండల పార్టీ నాయకుల ను సన్మానించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల నియమించిన మండల అధ్యక్షులు బుర్జ మండల కొత్తకోట నాగేంద్ర,పొందూరు మండల అధ్యక్షులు యలకల రమణ, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్ లనుఇ ఉత్తమ నాయకులుగా గుర్తించి పుష్పగుచ్ఛం ఇచ్చి గౌరవంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మోహనరావు మండల అధ్యక్షులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పార్టీ సూచించిన పూర్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ మండలంలో పార్టీ బాధ్యతను భుజస్కంధాలు పై వేసుకుంటూ ముందుకు వెళ్లాలంటూ పిలుపునిచ్చారు. జనసేన నాయకులు పాత్రుని పాపారావు మాట్లాడు తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మరియు బాల మురళి, ధనుంజయ్,రమణ, అనూష్ కుమార్, అశోక్, రాంబాబు, అప్పలరాజు, సురేష్, బాలకృష్ణరాజు, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక విజ్ఞానం

విశాలాంధ్ర -జలుమూరు: పుస్తక పఠనంతోనే విజ్ఞానం వస్తుందని గ్రంథాలయాధికారి ఆర్. ఢిల్లీశ్వరి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా జలుమూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి పుస్తక పఠనంపై అవగాహన పరిచారు. విద్యతో పాటు క్రీడలపై విద్యార్థులు ఆసక్తి చూపించాలన్నారు. వేసవి సెలవులను వృథా చేయకుండా గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.